కథ

"అమ్మా సువర్ణా! అన్నానికి రా తల్లీ" డైనింగ్ టేబుల్ దగ్గర గిన్నెలు సర్దుతున్న విశాల కేకేసింది. లోపల్నించి జవాబు లేదు. మంచి నీళ్ల గ్లాసులు, నేతి గిన్నె తెచ్చి పెడ్తూ మరోసారి పిల్చింది. 'ఆ! వస్తున్నా!' గదిలోంచి సువర్ణ పలికింది. అప్పటికే కంచాలముందు కూర్చున్న మావగారికి, భర్తకు, కొడుక్కు వడ్డిం చింది విశాల. ఎంతకీ కూతురు రాక పోవటంతో మళ్లీ "సువర్ణా రావే! అన్నం చల్లారిపోతుంది' అంటూ మళ్లీ పిలిచింది. "అబ్బబ్బ, వస్తున్నా నన్నాను కదా! ఎన్ని సార్లు పిలుస్తావు?" లోపల్నించి కసురుకున్నట్టు వినిపించింది.

# ఇసుక సంచి



'అది వస్తుందిలే నాకు నెయి వెయ్యి అంటూ కూర కలుపుకో సాగాడు గోపాలకృష్ణ.

'నువ్వూ వడ్డించుకోమ్మా అన్నారు విశ్వనాథం గారు.

'దాన్నే రానీలెండి మావయ్యా అంటూ ఉప్పు కోసం వంటింట్లో కెళ్లింది విశాల.

'అది వ చెప్పేదాకా మాక్కూడ వడ్డించవా అన్నడు శశాంక్ చిరాకు పడ్తున్నట్టుగా.

- జి. వసుమతి


'ఇదుగో సువర్ణా!. భోజనాని రావేంటి? ఎన్ని సార్లు పిలవాలి? ఏం రాచకార్యాలు చేస్తున్నావు లోపల అని గట్టిగా కేకేశాడు గోపాలకృష్ణ.

'అబ్బా! ఎన్నిసార్లు చెప్పాలమా వస్తున్నానని. నెయిల్ పెయింట్ వేసుకుంటున్నాను. అది ఆరద్దా అంతోపలే నీకు తొందర' అని విసుక్కుంటూ వచ్చి, బరబర కుర్చీలాక్కుని, కంచం ముంద కూర్చుంది సువర్ణ.

'ఇప్పుడేమన్నారని అంత విసుగు సర్లే తిను' అంటూ కూతురికి తన వడ్డించింది విశాల, కేకలేసింది ఆయనయితే చిరాకు నా మీదెందుకి అనుకుంటూ.

విశాల, గోపాలకృష్ణుల చిన్ని సంసారంలో విశ్వనాథంగార శశాంక్, సువర్ణలతో కలిసి అయిదుగురు సభ్యులు

కృష్ణమూర్తి బ్యాంక్ మానేజరు. విశాల డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నారు. విశ్వనాథంగారు రిటైరయిన దగ్గర్నించి కొడుకుతో పాటే ఉంటున్నారు. విశ్వనాథంగారు రిటైరయిన దగ్గర్నించి కొడుకుతో వాళ్లు హడావిడిగ పరిగెత్తటంతో, వీలయినంత వరకు రాత్రిపూట అందరూ కల్సి భోంచేయటం ఆయింట్లో ఎప్పటి నుంచో ఉన్న అలవాటు.



భోజనాలయిం తర్వాత వంటిల్లు సర్దుకొని పడుకొన్న విశాలకు త్వరగా నిద్రపట్టలేదు. ఇందాక భోజనాల దగ్గర సువర్ణ విసుగు గుర్తొచ్చింది. మనసుకు కష్టమనిపించింది. ఈ మధ్య ఎందుకో ప్రతి చిన్న విషయమూ తనకు పెద్దగా కనబడుతున్నట్టుంది అనుకుంది. నిన్నటికి నిన్నా అంతే. శశాంక్ కాలేజినించి రావటం మామూలుకన్నా ఆలస్యం అయింది. 'ఏరా! ఇంతాలస్యం అయింది' అన్నది తను ఆరాటంగా, వాడు విసుగుగా 'స్పెషల్ క్లాసు తీసుకున్నారు. బస్సు లేటయింది. అంతలోనే ఎందుకు నువ్వు అనవసరంగా 'టెన్షన్ పడతావు?' అని చిరాగ్గా లోపలికెళ్లాడు. ఎందుకో తనమీద అంత విసుగు, కాస్త సౌమ్యంగా చెప్పరాదా అనిపించింది. పిల్లలే కాదు, ఈ మధ్య భర్త కూడ తనని చీటికి మాటికీ ఏదో కారణంతో విసుక్కుంటున్నట్టు అనిపిస్తోంది. తనలోనే ఏదన్నా లోపమా? లేక వాళ్లలోనే తప్పుందా? ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకుంది.

పొద్దున్నే అలారం మోగటంతో మెలకువ వచ్చింది విశాలకు. లేచి త్వరత్వరగా పన్లు చేసుకోవడం మొదలు పెట్టింది. అంతలో సువర్ణ త్వరగా లేపమని చెప్పటం గుర్తొచ్చింది. ఓ వైపు పన్లు కానిస్తూనే మరో వైపు కూతుర్ని లేపే ప్రయత్నం మొదలు పెట్టింది. అరగంట సేపు లేపగా, లేపగా తల్లి మీద చిరాకు పడుతూ లేచింది సువర్ణ. లేస్తూనే, 'అబ్బ! ఏవిటమ్మా! తొందరగా లేపమని చెప్తే, ఇంతాలస్యం చేశావేంటి' అని సణుగుతూ బాత్రూంలోకి దూరింది. అంతలో శశాంక్

పక్కమీద కదిలాడు. 'కాసేపు పడుకోనియ్యలా అమ్మా! పొద్దుటే మీ గొడవేంటి?' అని చిరాకుపడుతూ గోడైపు తిరిగి పడుకున్నాడు. ముడుచుకు పోతున్న మనసుని ఓదారుస్తూ మళ్లీ పనిలో పడింది విశాల.

వంట కానిచ్చి, అందరికీ మధ్యాహ్నానికి డబ్బాలుసర్ది, మావగారికి కావల్సినవి టేబుల్ మీద పెట్టి, కాలేజికి వెళ్లటానికి తయారవుతోంది. అంతలో 'ఇదుగో! విశాలా! నా స్కూటర్ తాళం చెవులేవీ!' అని ముందుగదిలోంచి గోపాలకృష్ణ కేకేశాడు.

'నాకేం తెల్సు! సాయంత్రం యింటి కొచ్చాక ఎక్కడ పెట్టారో ఏవిటో, కాస్త సరిగ్గా వెతకండి' అని గదిలోంచే సమాధానమిచ్చింది.

'తీసిన వస్తువులు తీసించోట పెట్టటం చాతకాదు కానీ...' అని గొణుక్కుంటూ వెతుక్కోసాగాడు.

'నేనెందుకు తీస్తానండీ! మీరే ఎక్కడో పెట్టి మర్చి పోయుంటారు' అంటూ గదిలోంచి బయటకు వచ్చిన విశాల, సోఫాలో దిళ్ల కింద కూరుకు పోయినట్టున్న తాళం చెవులు తీసి యిస్తూ, 'ఎన్ని సార్లు చెప్తాను బయటనించి రాగానే తాళం చెవులు కొక్కానికి తగిలించమని. నా మాటే వినరుగదా!' అంది. వెంటనే గయ్యిమని లేచాడు గోపాలకృష్ణ 'చాల్లే! నాలో తప్పులు వెతకటం నీకు ప్రపంచంలో కెల్లా అతి ప్రియమైన సంగతి. మహాచెప్పొచ్చావులే' అంటూ చిరాగ్గా వెళ్లిపోయాడు. బాగుంది సంబడం, తను తప్పు చేసి, నామీద ఎగిరి పడ్డం ఏవిటో అనుకుంటూ తనూ బయల్దేరింది.

వంట కానిచ్చి, అందరికీ మధ్యాహ్నానికి డబ్బాలుసర్ది, మావగారికి కావల్సినవి టేబుల్ మీద పెట్టి, కాలేజికి వెళ్లటానికి తయారవుతోంది. అంతలో 'ఇదుగో! విశాలా! నా స్కూటర్ తాళం చెవులేవీ!' అని ముందుగదిలోంచి గోపాలకృష్ణ కేకేశాడు. 'నాకేం తెల్సు! సాయంత్రం యింటి కొచ్చాక ఎక్కడ పెట్టారో ఏవిటో, కాస్త సరిగ్గా వెతకండి' అని గదిలోంచే సమాధానమిచ్చింది.

సాయంత్రం ఇంటికొచ్చాక, కాఫీ కలిపి, మావగారికిచ్చి, తనూ ఒక గ్లాసు తీసుకొని దాంట్లో మంచం వాల్చుకొని కూర్చుంది. పక్కనే పళ్లెంలో ఉన్న మల్లెమొగ్గలు, కనకాంబరం కలిపి, మాల కట్టసాగింది. చేతులు యాంత్రికంగా కడుతున్నా, మనసు ఎక్కడో ఆలోచిస్తూంది. ఈ మధ్య ఎందుకో యింట్లో ప్రతి ఒక్కరూ తనమీద చిరాకుపడ్తున్నారు. ఎవరికి ఎవరి మీద కోపం, విసుగు కలిగినా దాన్ని నిస్సంకోచంగా తన మీద ప్రదర్శిస్తున్నారు తండ్రీ పిల్లలు. తమ ఏం తప్పు చేస్తోంది? భర్త, పిల్లల కోసమే అనుక్షణం తాపత్రయ పడటమూ, వాళ్ల అవసరాలే అన్నిటికన్నా ముఖ్యమైనవిగా అనుకోవటమేనా? పగలూ, రాత్రి కూడా వాళ్ల కోసమే ఖర్చుచేసి, తన సరదాలు సంతోషాలూ కూడా వాళ్లతోనే ముడి వేసుకోటమేనా? ఏదైతేనేం గానీ, తన మనసు మాత్రం వాళ్ల చిరాకు పరాకులకు ముడుచుకుపోతూంది. ఆలోచనల్లో పడి, పువ్వులు కట్టకుండా దారం మాత్రం వేలికి చుట్టుకోసాగింది.



'అమ్మా! ఏవిటే పరధ్యాన్యంగ ఉన్నావు?' అంటూ వచ్చార విశ్వనాధంగారు.

ఒక్క క్షణం ఉలిక్కిపడ్డ విశాల 'ఏ లేదు మావయ్యా!' అంటూనే మొగ్గల చేతిలోకి తీసుకొంది.

'ఏం లేక పోవటమేమిటి? ఈ మధ్య కొన్ని రోజులుగ గమనిస్తున్నాను. నీలో మునుపు హుషారు కనిపించటం లేదు. ఒంట్లే గాని నలతగా ఉందా?' అన్నారు.

'అబ్బే అలాంటిదేవీ లేదు. ఏద కాస్త చిరాకు అంతే' అంది.

'కాస్త చిరాకే అయితే అం పరధ్యానంగా ఉంటున్నావేమిట అన్నారు ఆప్యాయంగా.

ఆయన అలా అడిగే సరికి త మనసులో అణచి పెట్టుకొన్న బా చెప్పయాలనిపించింది విశాలకు.

'అంత పెద్ద విషయమేమీ కాదుగానీ, ఈ మధ్య మీ అబ్బాయి పిల్లలు నా మీద ఊరి విసుక్కుంటు న్నారు మావయ్యా! అయిందానికీ, కానిదానీ నా మీద చిరాకు పడ్తున్నారు. నేనేం పొరబాటు చేస్తున్నా అర్థః కావట్లేదు,' అంది చెమర్చిన కళ్లతో.

ఓస్ యింతేనా! ఈ మాత్రం దానికే అం బాధపడతావెందుకు? అన్నారు విశ్వనాథంగారు ఓదార్పుగ

'ఈ మాత్రానికే అనకండి మావయ్యగారూ! ప్రతీ చిన చితకా విషయానికే నా మీద చిరాకు పడితే ఎ భరించమంటారు? ఎన్ని సార్లని సర్దుకొమ్మంటారు చెప్పండి పోయిన వారం మీ అబ్బాయి పొద్దుటినించీ తలనొప్పి బాధపడుతూ అలాగే ఆఫీస్ కెళ్లారు కదా! నేను మధ్యాహ్న ఎలా ఉన్నారంటూ ఫోన్ చేస్తే, ఎంతలా కోప్పడ్డారో తెల్సా అంతలో ఏమయిపోతానని ఫోన్లు అంటూ నేనెంత బెంగ ఫోన్ చేశానో ఆయనకేం తెల్సు' అంది గొంతు బొంగుర పోగా.



'నిజమే నమ్మా! ఈ మధ్య నేను కూడ వాళ్ల వైఖరి గనిస్తూనే ఉన్నాను. నీకు కారణం తెలియలేదు. కానీ నేను తెలుసుకున్నాను' అన్నారాయన.

'కారణం తెల్సుకున్నారా?'

'అవును. వాళ్లు నీమీద చిరాకు పడటం సరియైనదే అనను, కానీ వాళ్లకు వేరే దారి లేదు మరి'

'అంటే'

'అంటే కృష్ణగానీ, పిల్లలుగానీ బయట బోలెడన్ని టెన్షన్లతో సతమత మవుతున్నారు. నీకు తెలియంది కాదుగా. వాడికి బ్యాంక్‌లో సమస్యలు, పనెక్కువ అయింది. పొద్దుననంగా వెళ్లి, రాత్రెప్పుడో ఎనిమిది, తొమ్మిదికి వస్తున్నాడు. ఇంట్లోనూ బాధ్యతలు పెరుగుతున్నాయి. ఇహ పిల్లలంటావా? పోటీ చదువులు. బుర్రల్లో ఖాళీ లేకుండా గోనె సంచీల్లో కుక్కినట్లు ట్యూషన్లూ, కోచింగులూ. 'నిజమే కానీ, ఇంట్లో నా మీద చిరాకు పడటానికీ, బయట వాళ్ల సమస్యలకూ సంబంధమేమిటి మావయ్యా?'

'అదే చెప్తున్నా. వాళ్ల సమస్యల వల్ల కలిగే చిరాకునీ, విసుగునీ బయట ఎవ్వరి మీదా చూపించలేరు. ఒకవేళ అలా ప్రదర్శించినా ఎవ్వరూ ఊరుకోరు. అలాగని ఆ కోపాన్నీ వాళ్లలోనే దాచుకోరు. అందుకే నువ్వు వాళ్లకు ఒక ఇసుక సంచీవన్నమాట'

'ఇసుక సంచీనా' అయోమయంగా చూసింది విశాల

'అవునమ్మా! సాండ్ బాగ్. డాక్టర్లు చెప్తారు చూడు, మనకి కోపం వచ్చినప్పుడు దాన్ని ఎవ్వరి మీదా చూపకుండా ఒక ఇసుకసంచీని కసిదీరా కొడితే సరి అని, అదన్నమాట. అటు కోపమూ తీరుతుంది. ఇటు ఆరోగ్యమూ పాడవదు. పై పెచ్చు మనుష్యులతో సంబంధాలూ చెడవు. అలా నీ భర్తకూ పిల్లలకూ నువ్వే ఇసుక సంచీవి? చెప్పటం ఆపి కోడలికేసి చూశారు.

ఏవీ అర్థం కానట్టు చూసింది విశాల.

మళ్లీ ఆయనే అన్నారు. 'చూడమ్మా! నువ్వు తమ బాగోగులు చూసే తమ మనిషివని వాళ్లకు బాగా తెలుసు. అందుకే ఎవరిమీదా చూపించలేని చిరాకు నీమీద చూపిస్తున్నారు. వాళ్లేం చేసినా నువ్వు భరిస్తావని వాళ్ల నమ్మకం. అది కలిగించింది కూడ నువ్వే. నువ్వు వాళ్ల మనసుకు దగ్గరైన దానివి. అంచేత, ఆ చనువుతోనే వాళ్ల కోపాలు నీ మీద చూపించి, నిన్ను ఇసుక సంచీలా వాడుకుంటున్నారన్న మాట. అదికూడ వాళ్లు తెలిసి చేసే పనికాదు. వాళ్ల ప్రమేయం లేకుండానే జరిగిపోతుంది'. అంతలో ఏదో అడగబోయిన విశాలని చేత్తో వారిస్తూ, 'ఆగు నువ్వడగబోయేది నాకు తెలుసు. మరి నీ చిరాకు మాటేవిటి అనికదూ! భార్యగా, తల్లిగా మారగానే ఆడదానికి ఓర్పు, సహనం సహజంగానే అల వడతాయి. అది మన ఆడవాళ్ల లోని ప్రత్యేకత. అదీగాకుండా నువ్వు కూడ అప్పుడప్పుడు మన పని మనిషిని కేకలేస్తావు కదా! నీ స్టూడెంట్స్‌ని కోప్పడుతావా లేదా? కొంత వరకు వాళ్లు నీకు ఇసుక సంచీలన్న మాట' అని నేను చెప్పింది అర్థమైందా అన్నట్లు చూశారు. విశాల ఆలోచిస్తూ తల దించుకుంది.

మళ్లీ ఆయనే అన్నారు. 'చూడమ్మా! నువ్వు తమ బాగోగులు చూసే తమ మనిషివని వాళ్లకు బాగా తెలుసు. అందుకే ఎవరిమీదా చూపించలేని చిరాకు నీమీద చూపిస్తున్నారు. వాళ్లేం చేసినా నువ్వు భరిస్తావని వాళ్ల నమ్మకం. అది కలిగించింది కూడ నువ్వే. నువ్వు వాళ్ల మనసుకు దగ్గరైన దానివి. అంచేత, ఆ చనువుతోనే వాళ్ల కోపాలు నీ మీద చూపించి, నిన్ను ఇసుక సంచీలా వాడుకుంటున్నారన్న మాట. అదికూడ వాళ్లు తెలిసి చేసే పనికాదు. వాళ్ల ప్రమేయం లేకుండానే జరిగిపోతుంది'. అంతలో ఏదో అడగబోయిన విశాలని చేత్తో వారిస్తూ, 'ఆగు నువ్వడగబోయేది నాకు తెలుసు. మరి నీ చిరాకు మాటేవిటి అనికదూ!

మొక్కలకు నీళ్లు పోస్తున్న విశ్వనాథంగారు మళ్లా 'చూడ మ్మా విశాలా! నీ భర్త పిల్లలు తమ ఒత్తిళ్లను, కోపతాపాలను నీమీదకి విసిరేస్తున్నారే తప్ప, నువ్వంటే వాళ్లకు ప్రేమాభి మానాలు లేవనుకుంటే చాలా పొరపాటు. అందరి కన్నా నువ్వే వాళ్లకు దగ్గరైన దానివి, కావాల్సిన దానివి. అందుకే ఆ చనువు. కాస్త నిదానంగా ఆలోచిస్తే నీకే అర్థమవుతుంది' అన్నారు.

కాసేపటికి విశాల నెమ్మదిగా అంది "నిజమే మావయ్యా! ఇన్నాళ్లూ నాకు యీ సంగతి తోచనేలేదు. ఏవిటో అనవసరంగా బాధపడ్డాను."

ఆ రోజు రాత్రి ఆలస్యంగా ఇంటికొచ్చిన భర్తను 'ఇంతాలస్యం అయిందేం' అనడిగింది విశాల. వెంటనే గోపాలకృష్ణ చిరాగ్గా 'మరే నేను నా ఫ్రెండ్స్ గోళీకాయలు ఆడుకుంటే...'అంటూ లోపలి కెళ్లాడు. చిత్రంగా విశాల అతన్ని చూసి 'ఎంత అలసిపోయారో' అనుకుందే తప్ప ముందులాగా బాధ పడలేదు.